"దేవగాథాలహరి"

# దానగుణం

జరా, మరణాలు కాకుండా సర్వసుఖాలూ, అనుభవించే స్వర్గలోకవాసుల కూ, దాని అధిపతి అయిన ఇంద్రునకూ... రాక్షసులంటే ఎపుడూ హడలే... ఏ క్షణాన తన ఇంద్రలోకాన్ని... వారి బలంతో ఆక్రమిస్తారో... తాను రాజ్యభ్రష్టుడై, సర్వసుఖాలూ కోల్పోవలసి వస్తుందేమోనని ఇంద్రునికి ప్రతిక్షణం భయమే. అతని భయానికి అర్థం లేకపోలేదు. బాహుబల సంపన్నులే కాకుండా... తపస్సంపన్నులైన రాక్షసులు ఎన్నోసార్లు స్వర్గలోకాన్ని ఆక్రమించటానికి సిద్ధపడ్డారు. అందుకే ఇంద్రునికి అంతభయం.

అందువల్ల అతను అహర్నిశలూ అప్రమత్తతతోనే ఉంటాడు.

"సకల బలసంపన్నుడే కాకుండా, తన సహజ దానగుణంతో, తన ప్రజలను కన్నబిడ్డల్లా పాలిస్తున్నాడు బలిచక్రవర్తి భూలోకాన్ని."

"అడిగినవారికి లేదనకుండా... ధర్మం తప్పక పాలించే తమ ప్రభువంటే భూలోకవాసులకి అను రూపం."

అమిత బలవంతుడైన బలిచక్రవర్తి ఎక్కడ తనమీదకి దండెత్తి వస్తాడో... తాను ఎక్కడ పదవీభ్రష్టుడై పోతానో అన్న ఆలోచన ఇంద్రుని ఒకచోట నిలువనీయటం లేదు.

వెంటనే ఆర్తత్రాణ పరాయణుడైన నారాయణస్వామిని శరణు కోరేందుకై వైకుంఠం పరుగెత్తాడు.

వైకుంఠంలో లక్ష్మీదేవితో తీరికగా చదరంగం ఆడుతున్నాడు విష్ణుమూర్తి.

చిలిపితనంగా లక్ష్మీదేవిని ఉడికిస్తూ ఎత్తుకిపైఎత్తు వేస్తూ చివరికి లక్ష్మీదేవి చేతిలో ఓడిపోయి ఆ ఓటమితో ఆమె కళ్ళల్లో వెలిగే కాంతిని తన్మయత్వంగా చూసే దేవదేవునికి ఎక్కడో ఎవరో పిలుస్తున్నట్లయ్యింది.

ప్రశ్నార్థకంగా భార్యముఖంలోకి చూశాడు.

ఆమెకీ అర్థం కాలేదు. కానీ క్షణకాలం కోపం మాత్రం వచ్చింది. ఒక్కసారన్నా సరదాగా భర్తతో గడపనీయరు కదా ఈ భక్తులు. ఏదోనక వంకతో తన భర్తను తీసుకెళ్ళిపోతారు. ఆయన సరేసరి. భక్తుల ఆర్తనాదం వినగానే నాగస్వరం విన్న నాగులా అయిపోతారు.

తిరిగి ఆర్తనాదం.

మాధవా! గోవిందా! మధుసూదనా.

ఎవరిది చెప్మా! ఆ గొంతు. ఎపుడో విన్నట్లే వుందే!

సాలోచనగా అన్నాడు నారాయణుడు.

అదీ... అది... దేవేంద్రుని గొంతులా ఉందే. సందేహంగా అంది లక్ష్మీదేవి.

అవును అది ఇంద్రుని గొంతే. లేచి నిల్చున్నాడు విష్ణుమూర్తి. మళ్ళీ ఏ అనర్థం జరిగిందో ఆందోళనగా అన్నాడు జనార్దనుడు. అంతే మళ్ళీ మీ ప్రయాణం.

ఆమె మాట పూర్తికానే లేదు.

"దేవేంద్రుడు పరుగెత్తుకొచ్చి విష్ణుమూర్తి పాదాలు పట్టుకున్నాడు గట్టిగా. దేవేంద్రా!

ఏమైంది! ఏమిటీ కలతనం.

దేవా! ఏంచెప్పను నా బాధ. నేను నిశ్చింతగా, నిబ్బరంగా కూర్చునేందుకు వీలులేకుండా పోయింది. అసలు అవిశ్రాంత నాకు మిగులుతుందా! దీనంగా అడిగాడు దేవేంద్రుడు.

"అసలు జరిగిందేమిటో చెప్పకుండా ఇదంతా ఏమిటి దేవేంద్రా! రవ్వంత విసుగు ధ్వనించింది విష్ణుమూర్తి కంఠంలో."

"అదేనమ్మా! ఆ రాక్షసరాజు..."

ఎవరూ! బలిచక్రవర్తేనా? అతనివల్ల నీకేం నష్టం జరిగింది? అతను ఎవరికీ అపకారం చేసేవాడుకాదే...

నిజమే! కానీ ఎపుడు ఏ తపస్సు చేస్తాడో ఏ వరం పొందుతాడో... ప్రతిక్షణం నాకు భయంగా ఉంది. ఏ నిముషంలోనైనా స్వర్గలోకంపై దండెత్తవచ్చు. అపుడు నా పరిస్థితి ఏమిటి! అందుకే ముందుగానే మిమ్మల్ని శరణుకోరితే.

అయితే ఏం చేయమంటావు.

అతను నాలోకంపై దండెత్తకుండా చూడండి.

అతను చాలా మంచివాడు. ప్రజలను కన్నబిడ్డల్లా పాలించేవాడు దాత... అటువంటి సత్యప్రవర్తనుని మహావ్యక్తిని అన్యాయంగా ఎలా వధించటం ఆలోచనలో పడ్డాడు నారాయణుడు.

అడికాదు నాథా! అతనిని వధించే బదులు అతనికి వేరే రాజ్యం ఏర్పాటు చేయవచ్చుగా.

అతన్ని వధించే వంకతో తన నాథుడు తనకు ఎక్కడ దూరం అవుతాడో అని ఆమె బెంగ.

"సాలోచనగా భార్యవంక చూశాడు నారాయణుడు. భార్యకళ్ళలోని దిగులు చూసేసరికి ఆయనకి జాలేసింది. నిజమే దుష్టశిక్షణార్థం తను ఎత్తే అవతారాలలో లక్ష్మీదేవిని కూడా కష్టాలపాలు చేస్తూనే ఉన్నాడు.

ఈసారి అలా చేయకూడదు. అందుకే ఆలోచనలో పడ్డాడు విష్ణుమూర్తి. ఇద్దరూ ఆయన వంకచూస్తూ అలాగే ఉండి పోయారిద్దరూ.

ఆలోచనలో మునిగిన విష్ణుమూర్తి పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి తేలికగా నిట్టూర్చా రిద్దరూ.

"బలిచక్రవర్తి అంతరంగిక మందిరంలో ఆలోచనా నిమగ్నుడై ఉన్నాడు. ఆయననే గమనిస్తూ కూర్చున్నాడు రాక్షస గురువు శుక్రాచార్యులు. ఆయన ముఖం చాలా గంభీరంగా ఉంది. కళ్ళు ఎర్రగా ఉండి చూసేందుకు భయంకరంగా ఉన్నాయి.

"గురువర్యా! గంభీరంగా పిలిచాడు బలిచక్రవర్తి."

"ఏం... మహారాజా!"

"మీరు చెప్పినది ఆలోచించాను. ఎలా ఆలోచించినా... మీరు చెప్పినది సబబుగా లేదు. మీ మాట కాదంటున్నానని మీరు కోపగించకండి. మహారాజునై ఉండి ఒకరికి న్యాయం చెప్పవలసిన నేను అసత్యమాడి అపకీర్తి తెచ్చుకోలేను. ఇంతవరకూ అడిగిన వారికి లేదనలేదు. బలిచక్రవర్తి అంతటివాడే లేదంటే ఇక సరి! అంతటి అపకీర్తి నా ప్రాణంపోయినా సరే! భరించలేను. నన్ను క్షమించండి... స్థిరంగా అన్నాడు బలిచక్రవర్తి."

"చూడు మహారాజా! నీ క్షేమం కోసం, నీ ప్రజల క్షేమంకోసం నాకు తెలిసినది ముందుగా నీకు చెప్పాను. ఆ తర్వాత నీ ఇష్టం. అక్కడనుంచీ లేచి వెళ్ళిపోయాడు శుక్రాచార్యులు.

బలిచక్రవర్తి కళ్ళల్లో ఏదో తెలియని ఆనందం. తనకి తనే సాటిగా నిలవాలనే గర్వంపు నీడిక. తన జన్మ సార్థకమయిందనే తృప్తి... ఆనందం.

ఆయన ముఖం ప్రశాంతంగా ఉంది.

నిండుసభలో, గురువర్యులు, పండితులు, మంత్రులు వందిమాగదులు కొలువు తీరగా, సింహాసనాన్ని అధిష్టించేవాడు బలిచక్రవర్తి. ఆయనను చూడగానే ప్రజలు జయజయనాదాలు పలికారు.

మహాప్రభూ! మీ దర్శనార్థం ఓ విప్రుడేతెంచాడు. నమస్కరించి చెప్పాడు భటుడు.

ప్రవేశపెట్టు... ప్రసన్నంగా అన్నాడు బలిచక్రవర్తి.

శుక్రాచార్యుల ముఖం కోపంతో ఎర్రబడిపోయింది. అయినా నిగ్రహించుకున్నాడు.

చేత తాటాకు గొడుగు నుదుట వీభూదిరేఖలు... గోచీపోసికట్టిన పంచె, భుజాన కండువా, నున్నని గుండు, ముడివేసి వదిలిన చిన్న పిలక... మరుగుజ్జు లాంటి వింత ఆకారం... చూసేవారికి నవ్వుతెప్పించినా తెలియని భక్తి భావంతో చేతులెత్తి నమస్కరించాలనే భావన.

ఆ విచిత్ర బాపడు సభలో అడుగుపెట్టగానే అందరి దృష్టీ అతని మీద పడింది.

ఎవరికి వారే వారికి తెలియకుండానే రెండుచేతులూ జోడించారు... ఒక్క శుక్రాచార్యులు తప్ప.

ఆ వింత బ్రాహ్మణుడే, శుక్రాచార్యులకి నమస్కరిం

చాడు. అది చూసిన శుక్రాచార్యులకి మరింత ఒళ్ళుమండి పోయింది. ఏం చేయలేని అసహాయతతో ఆయన కళ్ళు నిప్పులు కక్కాయి. చిరునవ్వు నవ్వాడు ఆ పొట్టి బానడు.

ఆ నవ్వులో ఏదో తిరస్కృతి... నువ్వు నన్ను ఏమీ చేయలేవనే అన్న ధీమా. అపుడే ఏయింది! నేను చేయబోయేది ముందుంది ఇంకా... అపుడు చూపిస్తా నా తడాఖా... అనే కొంటెతనం.

ఇక నిగ్రహించుకోలేక ఏమీ చేయలేక అక్కడనించి వెళ్ళిపోయాడు శుక్రాచార్యులు.

బలిచక్రవర్తి అంతా అర్థమయిపోయింది. అయినా ఏమీ తెలియనట్లే.

ఎవరు స్వామీ! తమరు! మావల్ల తమకి కావలసిన మేలు ఏమిటో, శలవీయండి. వినయంగా అడిగాడు చక్రవర్తి.

రాక్షసరాజు అయి ఉండీ బ్రాహ్మణులను అంతగౌర వించే ఆ చక్రవర్తిని మోసం చేస్తున్నానే అన్న భావన ఆ చిరు బాపడి కళ్ళల్లో ఓసారి సీసిన చిరు సీసికలా కదలాడింది. కానీ కర్తవ్య నిర్వహణలో అది క్షణకాలమే.

నేనొక వటుడిని, నన్ను వామనుడంటారు. నిన్నొకటి అర్థించటానికి వచ్చాను. అడిగినవారికి లేదనకుండా దానం చేసే దాతవని విన్నాను. అందుకే ఆయన మాట పూర్తికాలేదు.

చిరునవ్వు నవ్వాడు చక్రవర్తి.

చెప్పండి స్వామీ! సందేహించకండి... మీరెవరో నా గురించి అంతా వినేవచ్చారు. నా ప్రాణం కావలసినా సంతోషంగా ఇస్తాను. దృఢంగా అన్న చక్రవర్తి వంక మెచ్చుకోలుగా చూశాడు ఆ పొట్టి బ్రాహ్మణుడు.



తాడేపల్లి భాగ్యలక్ష్మీమాధవ్

## స్మార్ట్‌రావు తెలివి!

స్మార్ట్‌రావు ఆఫీసు పనిమీద వారం రోజులు హైదరాబాద్ నగరానికి వచ్చేడు. ఒక లాడ్జింగ్ రూం అద్దెకి తీసుకుని దిగాడు.

ఆయన రూంలో కొచ్చిన ఐదు నిముషాల్లోనే ఆయనకి ఒక కాల్ గర్ల్ నుంచి ఫోన్ వచ్చింది. వెయ్యి రూపాయలు ఛార్జీ మీద వారం రోజులు ఆ అమ్మాయిని బుక్ చేసుకున్నాడు స్మార్ట్‌రావు.

ప్రతిరోజు రాత్రి శివరాత్రి జాగారం చేసేడు స్మార్ట్‌రావు... ఆ అమ్మాయితో! సరిగ్గా వారం రోజుల తరువాత తన పెట్టె బేడా సర్దుకుని, ఆ అమ్మాయి చేతిలో డబ్బులున్న కవరు పెట్టి బయలు దేరాడు... రైల్వేస్టేషన్‌కి! ఆ అమ్మాయి తన ఇంటికి బయలు దేరింది. దారిలో కవరు విప్పి చూసి ఖంగుతిన్నది ఆ కాల్‌గర్ల్. అందులో ఐదువందలు మాత్రమే వున్నాయి. తను వెళ్తున్న ఆటోని రైల్వేస్టేషన్‌కి పోనిచ్చి నేరుగా వెళ్ళి స్మార్ట్‌రావు కాలర్ పుచ్చుకుందా అమ్మాయి.

"ఏమిటి? వెయ్యిరూపాయలు మాట్లాడి ఐదు వందలే ఇచ్చారు?" అంటూ నిలదీసి స్మార్ట్‌రావుని అడిగింది.

నెమ్మదిగా కాలర్ పుచ్చుకున్న చేయిని విడిపించుకుని... ఒకసారి తన వెంట్రుకలను సవరించుకుని ఆ అమ్మాయి ప్రశ్నకి ఇలా సమాధానం చెప్పాడతడు.

"నిన్ను వెయ్యి రూపాయలకు మాట్లాడుకున్న మాట నిజమే! కాని రూం ఛార్జీ, నీ తిండి ఛార్జీ, నువ్వు పొందిన సుఖం ఛార్జీ, ఇన్నిటికి కలిసి ఐదు వందలైనాయి. కావాలంటే హోటల్‌కెళ్ళి తెలుసుకో" అంటూ కదిలే రైలు ఎక్కేసాడు స్మార్ట్‌రావు... తన తెలివి చూపించి!

ఏమీలేదు రాజా! నాకు మూడడుగులు నేలకావాలి. అందుకే భూపాలుడవయిన నిన్ను అర్థించటానికి వచ్చాను.

తప్పకుండా ఇస్తాను స్వామీ! ఛటునినే కమండలంలో నీరు తెప్పించాడు చక్రవర్తి.

ప్రశాంతంగా బ్రాహ్మడి దోసిలిలో నీరుపోసి దానం చేయబోయిన చక్రవర్తి తెల్లబోయాడు. నిండుగా ఉన్న కమండలంలోని నీరు ఒక్క చుక్క కూడా బ్రాహ్మడి దోసిల్లో పడలేదు చక్రవర్తికి అర్థం కాలేదు. కానీ బ్రాహ్మడికంతా అర్థం అయిపోయింది.

ఉండు మహారాజా! కమండలంలోని చిల్లికి ఏదో అడ్డంపడినట్లుంది. దానిని శుభ్రం చేస్తాను అంటూనే గొడుగులోని పుల్ల తుంచి కమండలంలోని చిల్లులోకి పొడిచాడు బ్రాహ్మడు. మరుక్షణం బాధాకరమైన కేకతో శుక్రాచార్యులు బయటకు వచ్చాడు. ఆయన కన్ను నెత్తురు కారుతోంది. గుడ్డు చితికిపోయింది.

తెల్లబోయాడు చక్రవర్తి.

ఏమీలేదు రాజా. నీవు నాకిచ్చే ఈ దానం వలన నీకు చాలా నాష్టం జరుగుతుందనే భయంతో మీ గురువు శుక్రాచార్యులు సూక్ష్మరూపంలో ఈ కమండలంలో అడ్డంగా ఉండిపోయాడు.

అందుకే నీరు రాలేదు. నేను పొడిచిన ఆ పుల్ల ఆయన కంటికి తగిలి ఆయనను గ్రుడ్డివానిగా ఒంటికంటి శుక్రాచార్యులుగా చేసింది.

అన్నింటా తన శిష్యుడు తన రాజు కీర్తిమంతుడు కావాలని ఆశించే గురువే స్వార్ధ పరత్వంతో అడ్డుపడి నందుకు తగిన శాస్తే జరిగింది. ఇక ఇపుడు దానమిచ్చి కీర్తిమంతుడివినే... గంభీరంగా ఉన్న ఆ వటుడి గొంతు నలుదిక్కులా మ్రోగిపోయింది.

శుక్రాచార్యులు సిగ్గుతో తలవంచుకున్నాడు.

బ్రాహ్మడికి మూడడుగుల దానాన్ని అర్ఘ్యంతో శాస్త్రరీత్యా దానంచేశాడు చక్రవర్తి.

ఇక మీరు అడిగిన ఆ మూడు అడుగుల దానం ఎక్కడ స్వామీ తెలపీయండి. వినంగా అడిగిన బలిచక్రవర్తి వంకమెచ్చుకోలుగా చూశాడు వామనుడు.

భూమి అంతా ఒక పాదం... ఆకాశానికి ఒక పాదం కప్పి తన విశ్వరూపం ప్రదర్శనం చేసిన ఆ బ్రాహ్మడి అనంతరూపాన్ని చూసిన బలిచక్రవర్తి పరవశుడై పోయాడు.

రాజా! నీవిచ్చిన మూడగులకీ రెండడుగులే సరిపయింది. మరి మూడో అడుగు ఎక్కడ పెట్టను.

మహానుభావా! నువ్వెవరో నీ అభీష్టమేమిటో నాకు ముందే తెలుసు. అందుకే నేను నీకు దానమీయటానికి సిద్దపడ్డాను. ఎన్నిజన్మలు తపస్సు చేసినా ఎవరికీ లభ్యంకాని ఆ అదృష్టం నాకు దక్కింది.

నీ అనంత పాదం నా శిరస్సుమీద పెట్టండి. అంతకంటే మీకు నేను ఇయ్యగలిగేది ఏమీ లేదు. నా జన్మతరించింది. వినయంగా తలవంచాడు బలి చక్రవర్తి.

వామనుడు అతని భక్తికి పరవశుడై పోయాడు.

చూడు రాజా! నీ కీర్తి దిగంతాల్లో మారుమ్రోగు తుంది. నువ్వు పాతాళలోకాన్ని ధర్మంగా పాలించు. అంటూనే చేతులు ముకుళించి కూర్చున్న బలిచక్రవర్తి తలమీద కాలిపాదం పెట్టి గట్టిగా తొక్కేసాడు వామనుడు.

బలిచక్రవర్తి పాతాళలోకానికి చేరాడు.

అక్కడ ప్రజల్ని తన సహజగుణంతో చల్లగా పరిపాలించసాగాడు.

ఇంద్రుడి భయం తీరిపోయింది. తనమీద తిరిగి రాకుండీ బలిచక్రవర్తి దగ్గరనుంచీ మొత్తం దానరూపంగా తీసుకున్న విష్ణుమూర్తి తనకి ఎంత విశ్రాంత కలిగిం చాడు? ఇక తనకి భయం లేదు. అందుకే ఆయనను ఆర్తత్రాణ పరాయణుడంటారు.

రెండుచేతులా జోడించాడు ఇంద్రుడు.

లక్ష్మీదేవితో సరాగాలాడుతున్న విష్ణుమూర్తి చిరు నవ్వు నవ్వాడు. ఇంద్రుని చేష్టలకీ సిరికి నవ్వాకి. ఎందుకు నవ్వాడో ఆయన అర్ధాంగికి మాత్రం తెలియలేదు.

... ... ...

# బర్త్‌డే గ్రీటింగ్స్



పేరు: యం. అభినయ్, పుట్టినతేది: 20.6.1990. తల్లిదండ్రులు: శ్రీమతి సబితమాణిక్యం. అడ్రసు: తిలక్ నగర్, హైద్రాబాద్.



పేరు: యం. సందీప్
పుట్టినతేది: 12.4.1988.
తల్లితండ్రులు: శ్రీమతి శారద పాండురంగా రావు
చిరునామా: 12 1 396, లాలాపేట,
సికింద్రబాద్ 500 017.



పేరు: కె. శ్రీకాంత్, పుట్టినరోజు: 21.6.1989. తల్లిదండ్రులు: శ్రీమతి శోభారాణి శ్రీరాములు (బి.ఏ.ఎ ఫ్.యం.). చిరునామా: శ్రీలక్ష్మి క్లినిక్, బాన్సువాడ, నిజా మాబాద్.



పేరు: కె. సంతోష్‌కుమారి
పుట్టినతేది: 15.4.1989
తల్లితండ్రులు: శ్రీమతి రామ్‌చంద్ర
చిరునామా: 17 9 448, చావని,
యాకత్‌పురా, హైద్రాబాద్ 23.